W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-11-2025

## జాడ లేని మిషన్ భగీరథ నీళ్లు

### మహా దిన పత్రిక వార్తకు స్పందించిన గ్రామ కార్యదర్శి హారిక



06

మహా ఎఫెక్ట్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరు పాడు మండల పరిధిలోని పడమట నర్సాపురంలో గత మూడు రోజులు గా మిషన్ భగీరథ నీళ్లు జాడ కనిపించడం లేదంటూ మహా దినపత్రికలో ప్రచురించిన వార్తకు గ్రామ కార్యదర్శి హారిక స్పందించి తక్షణ చర్యలు చేపట్టారు.



08

## అక్రమ సంబంధం ప్రాణం తీసింది!

- మరోసారి హత్యతో గ్రామం షాక్‌లో!
- పరువు, ప్రతీకారం, అనుమానాల కత్తి మధ్య చిదిమిన ప్రాణం

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామం మరోసారి హత్య సంఘటనతో కుదేలైంది. వారం క్రితం నాగమణి అనే మహిళను సొంత తమ్ముడు హత్య చేసిన ఘటన మరువకముందే, అదే గ్రామానికి చెందిన బుర శ్రీనివాసరావు అనే వ్యక్తి దారుణంగా హతమార్చబడ్డాడు.



06

## ఎట్టకేలకు ప్రధాన రహదారికి మోక్షం..!

- రహదారిపై మరమ్మతులు ప్రారంభం
- పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నేతలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు-ఎటునాగారం ప్రధాన రహదారి చివరికి మరమ్మతుల దిశగా కదిలింది. గత కొన్ని నెలలుగా ఈ రహదారి ఆద్యంతం పెద్దపెద్ద గోతులు, గుంతల తో ప్రయాణి కులకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తూ ఉంది.



06

## ఘనంగా రాష్ట్రస్థాయి 69వ బాల బాలికల కబడ్డీ పోటీలు ప్రారంభం

రాష్ట్రస్థాయి 69వ బాల బాలికల కబడ్డీ పోటీలు పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఇఓ నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పది జిల్లాల క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరించారు.





# జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

## మణుగూరులో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, మహా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక కేకును పార్టీ శ్రేణులతో కలిసి కట్ చేశారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు కేకు, మిఠాయిలను తినిపించారు. సీఎం రేవంత్ రెడ్డికి పినపాక నియోజకవర్గం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### టిప్పర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో

మణుగూరు మండలంలోని 14 టైర్ టిప్పర్ లారీ యూనియన్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా శక్తివంతంగా పాలనను అందిస్తున్నారన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపారు.

07

# ఘనా దేశంలో పెట్టుబడులకు సింగరేణికి ఆహ్వానం

## సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం

### కీలక ఖనిజాలలో భాగస్వాములమవుతామని వెల్లడి

- సింగరేణి విస్తరణలో ఇది ఒక శుభపరిణామం
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రపంచంలోనే వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్, లిథియం తదితర ఉత్పత్తులకు ప్రముఖ దేశంగా పేర్కొనే రిపబ్లిక్ ఆఫ్ ఘనా దేశం సింగరేణి సంస్థను తమ దేశంలో పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ఈ మేరకు సింగరేణి భవన్ లో శనివారం ఘనా దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం వారు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తో సమావేశమై పలు వ్యాపార అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఘనా దేశ ప్రతినిధి బృందం మాట్లాడుతూ తమ దేశంలో ఖనిజ రంగంలో పెట్టుబడులకు అవకాశం ఉందని, ఈ విషయంలో అపార అనుభవం గల సింగరేణి సంస్థకు తాము స్వాగతం పలుకుతున్నామన్నారు. తమ దేశంలో ప్రధానంగా వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్, లిథియం వంటి పలు ఖనిజాల తవ్వకం ఉత్పత్తులు పెద్ద ఎత్తున జరుగుతుంటాయని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తుంటామన్నారు. అయితే ఉత్పత్తి పెంచడానికి ఇందుకు అవసరమైన పెట్టుబడులను ఆహ్వానించడం కోసం వచ్చామని, మైనింగ్ లో ఎంతో అనుభవం ఉన్న సింగరేణి సంస్థ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. తమ దేశంలో బొగ్గు మైనింగ్ కూడా ఉందని, ఇందులోనూ సింగరేణి సహకారాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. కీలక ఖనిజ రంగాల్లో కూడా ప్రవేశించాలని ప్రయత్నాలు మొదలుపెట్టే దీనిపై సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా విదేశాల్లో ఇతర ఖనిజాలు, కీలక ఖనిజ రంగాల్లో కూడా ప్రవేశించాలని ఇప్పటికే నిర్ణయించి ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఘనా దేశంలో కూడా మైనింగ్ జరపటానికి గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. కీలక ఖనిజ తవ్వకాలకు అవకాశం ఉంటే అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో ఘనా దేశానికి చెందిన సాంకేతిక బృందం కేంద్ర ప్రభుత్వంతో సమావేశం కానుందని ఆ దేశ ప్రతినిధి బృందం పేర్కొంది. ఆ సమయంలో మరో దఫా సమావేశం కావాల్సిందిగా అలాగే తమ దేశానికి సింగరేణి బృందాన్ని కూడా పంపించాల్సిందిగా వారు సీఎండీని కోరారు. దీనిపై సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ సింగరేణి అధికారుల బృందాన్ని పంపిస్తామని పేర్కొన్నారు. మొత్తం మీద చూస్తే తొలిసారిగా ఒక ఆఫ్రికా దేశంలో అడుగుపెట్టడానికి సింగరేణి సంస్థ ముంగిటకు అవకాశం వచ్చిందని పేర్కొనవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్)గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్)టి.శ్రీనివాస్, ఘనా దేశ ప్రతినిధి బృందంలో బిజినెస్ కన్సల్టెంట్ అబ్దుల్ సలాం మోర్గాన్ అగ్బోటు, ఘనా దేశం తరఫున మాలి దేశ రాయబారి అహ్మద్ ఉమర్ సాండా, ఘనాదేశ అధ్యక్షులు జాన్ సోదరులు ప్రముఖ వ్యాపారవేత్త మైకేల్ మహామ, ఘనా దేశ స్టాండర్డ్స్ బోర్డ్ ఛైర్మన్ మొగ్తారి హుడు, ఘనా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్యాలయ సీనియర్ కరస్పాండెంట్ అగ్రే ఎలిషమా ఫ్రెడరిక్, నేషనల్ సెక్యూరిటీ విభాగం అధికారి అంగా మ్యైన్ సైతాసలిఫు, ప్రముఖ వ్యాపారవేత్త అగ్బెంకోర్ ఎడ్నా ఈడెం, ఘనా బిజినెస్ హెడ్ పరుల్ కక్కర్ పాల్గొన్నారు.

## కొడుకు వైద్యం కొరకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న తండ్రి

### హైదరాబాదులో చికిత్స పొందుతున్న తనయుడు



**జూలూరుపాడు, మహా:** కన్న కొడుకు కలలో కూడా ఊహించని భయంకర వ్యాధి బారిన పడితే తనకు ఉన్నదంతా అమ్మేసి, తన స్థాయికి మించి అప్పుచేసి, లక్షల రూపాయలు పోసి శాస్త్ర చికిత్సలు చేపించి వైద్యం పొందుతున్న తనయుడి వైద్య ఖర్చులకు ఇంకొంత డబ్బు అవసరం కావడంతో చేసేదేమీ లేక, కొడుకు వైద్యం కొరకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న ఒక తండ్రి దీన గాథ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన సోబ్బని సూర్యం కుమారుడు సోబ్బని వెంకన్న బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ గతంలో హైదరాబాద్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఆపరేషన్ చేయించుకుకొని చికిత్స పొందుతున్నాడు. దీంతో మరోసారి ఆపరేషన్ చేయించాల్సి రావడంతో ఇప్పుడు ఆరోగ్యశ్రీ వర్తించడం లేదు. గతంలో ఆపరేషన్ కు ఆరోగ్యశ్రీ తో పాటు, చాలా డబ్బు అవసరం కావడంతో ఉన్నవన్నీ అమ్మేసుకుని చికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం తన కుమారుడి వైద్యం కోసం లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు పేర్కొనడంతో విషయం తెలుసుకున్న సూర్యం కలత చెంది అందిన కాడికి అప్పులు చేసి, లక్షల ఖర్చులు భరించ లేక లేబోదిబోమంటూ దాతల ఆర్థిక సహాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు ప్రాణాలు కాపాడేందుకు దాతలు సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదకోవాల్సిందిగా వారు వేడుకుంటున్నారు. సహాయం అందించదలసిన వారు 9490517657 ఫోన్ నెంబర్ కు గూగుల్ పే, లేదా ఫోన్ పే ద్వారా సహాయాన్ని అందించాలని కోరారు.

## ఒప్పంద కార్మికులకు రూ.50 లక్షల ప్రమాద బీమా వర్తింప జేయండ

### ఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి



**భద్రాద్రి బ్యూరో, మహా:** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఈ పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ఈ పథకాన్ని మొట్టమొదటగా సింగరేణిలో ప్రారంభించడంలో సహకారం అందించిన బ్యాంకుల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సింగరేణి భవన్లో ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించడం సంతోషకరం అన్నారు. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించామన్నారు. ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించిందని అన్నారు. అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎస్బీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సురేశ్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, రేఖారావు, రమేశ్, విక్రమ్ సింగ్, రాజేశ్ సిన్హా, ఎడ్రిక్ అజయ్డిసౌజా, శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, వాణి, మాధురి, సైదులు, మణికందన్, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలకు సింగరేణి సంస్థ వితరణ



**సత్తుపల్లి, మహా:** సింగరేణి సత్తుపల్లి ఏరియాకి ప్రప్రదంగా ఎంపికైన జనరల్ మేనేజర్ చింతా. శ్రీనివాస్, ఏ.జి.ఎం నరసింహారావు ఆధ్వర్యంలో కిష్టారం ప్రాథమిక పాఠశాల,కిష్టారం ఎస్ సి కాలనీ పాఠశాల, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 135 విద్యార్థులకు సుమారు 186000 రూపాయలు విలువగల వ్రాత పుస్తకాలు,స్కూల్ బ్యాగులు, షూ,బెల్ట్, టై, సాక్సులు మొదలైనవి వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా జి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యకు ద్రోహదపడే కార్యక్రమాలు నిర్వహించడంలో తన వంతు సహాయం అందజేస్తానని ప్రభావిత ప్రాంతం విద్యార్థిని విద్యార్థులు సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు వినియోగించుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాస్,మాధవి, భాస్కరరావు గ్రామ పెద్దలు నరుకుల్ల రవి, గుడ్లూరి జనార్ధన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ జన్నదిన వేడుకలు

**దమ్మపేట, మహా:** జన హృదయ నేత ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు ఆద్వర్యంలో స్థానిక రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద బారిగా పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు పగడాల రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ లో సుభిక్షంగా పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడం అనేది కాంగ్రెస్ నాయకఢిగా మంచి అవకాశం వచ్చింది అన్నారు. ఈ పార్టీలో.కాంగ్రెస్ అహలు వృద్ధి చెందకూడదని చేస్తున్న అన్యమ తస్థుల ఫరిచయాలు.ఇబ్బందులు పెబుతున్నాయని తెలపారు. కేక్ కటింగ్ చేసిన తదుపరి ప్రతి ఒక్కరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కా నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు





**కూసుమంచి, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాల ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. భారీ కేక్ ను భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తినిపించారు. సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజల కోసం నిరంతరం ఆలోచించే ముఖ్యమంత్రి మనకు ఉండటం సంతోషంగా ఉందన్నారు. కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## పీఆర్ టీయు ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా వెంకటరమణ ఎంపిక



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం గురవాయిగూడెం తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు గిలకత్తుల వెంకట రమణను పీఆర్టీయూ పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా ఎంపిక చేస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి భిక్షం గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జీవీ రమణ మాట్లాడుతూ... తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన పీఆర్పీఏ రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట్ నర్సయ్య, మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, పిఆర్టియు అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి రంగారావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు.

## 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా

### అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం,మహా:** ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శనివారం తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ -2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్ని సంచులు అందించడం జరుగుతుందని, రైతుల ఇంటి వద్దకు గన్ని సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ చేశామని అన్నారు. గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామని, గన్ని సంచులకు జిల్లాలో ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## గృహ నిర్మాణ సామాగ్రి రేట్ల పెరుగుదలను నియంత్రించాలి

### సిపిఐ నాయకుల డిమాండ్

**కొత్తగూడెం అర్బన్, మహా:** ఇందిరమ్మ గృహ నిర్మాణాల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని గృహ నిర్మాణ సామాగ్రి రేట్లను అమాంతం వ్యాపారులు పెంచడం పట్ల అధికారులు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉన్నాం దాస్ గడ్డలో జరిగిన ఇందిరమ్మ గృహ లబ్దారుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గృహ నిర్మాణాలను దృష్టిలో పెట్టుకొని ఇదే అదునుగా భావించి సిమెంటు, మట్టి, ఇటుకలు ఇసుక, ఇనుప సామాగ్రి తదితర గృహాపకరణాల రేట్లను విపరీతంగా పెంచడం వల్ల లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ఈ రేట్ల పెంపుదలతో గృహ నిర్మాణాల లబ్ధిదారులు ఆర్థికంగా చితికి పోవాల్సిన వస్తుందని వారు అన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్దిదారులకి సిమెంటు, ఇటుక ఇసుక మట్టి ఇనుప రాడ్లు తదితర సామాగ్రి రేట్లు వారికి అందుబాటులో ఉండేటట్టుగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారులకు లబ్ధిదారుల తరఫున వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉన్నందాస్ గడ్డ శాఖ 1, 2 కార్యదర్శులు ఎస్కే జలీల్, తొగరు నరేంద్ర కుమార్, నాయకులు గుంజ వెంకన్న, శుభానాలి, రాజు, రేవంత్, సంపత్, మైమున భాను, పద్మ కోరి కళ్యాణి, కొత్తూరు శారద తదితర లబ్ధిదారులు పాల్గొన్నారు.



## విజయవంతంగా క్రీడా పోటీలు



**వైరా,మహా:** 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు వైరా స్థానిక టి.జి.ఎస్. డబ్ల్యు.ఆర్.ఎస్. జూనియర్ కళాశాల (బాలికలు)లో ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు, ఆటల ప్రాముఖ్యతను వివరించారు. విజయం సాధించాలనే ప్రయత్నం చేయాలని, అపజయంలోనూ ధైర్యంగా ఉండాలని, జీవితంలో ధైర్యం ఎప్పుడూ వదిలి పెట్టకూడదని విద్యార్థులకు సూచించారు. లక్ష్య సాధనలో కృషి, నిబద్ధత, పట్టుదల ఎంతో ముఖ్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ అధికారి కె.అలివేలు, డిసిఓ ఎం. రాజ్యలక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సమత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హాకీ రాష్ట్రస్థాయి పోటీలకు కృష్ణసాగర్ గురుకుల విద్యార్థుల ఎంపిక



**బూర్గంపాడు మహా:** బూర్గంపాడు మండలంలోని కృష్ణసాగర్ లో ఉన్నతెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల చెందిన ఐదుగురు విద్యార్థులు అండర్-17 విభాగంలో హాకీ రాష్ట్రస్థాయి క్రీడా పో టీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మెం డెం దేవదాస్ తెలిపారు.జిల్లా స్థాయి సెలక్ష న్ పోటీలు కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించగా, కృష్ణసాగర్ గురుకుల విద్యార్థు లు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పో టీల్లో పాల్గొనే అర్హత సాధించారు. బైపీసీ ప్రథ మ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పి. సాయిరాం, ఎస్. సాయి కార్తీక్, ఎస్. కృష్ణ మ నోహర్, కే. కిరణ్, పి. అనిల్ లను ప్రిన్సిపాల్ మెండెం దేవదాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# అక్రమ మట్టి రవాణాకు అదుపు ఏది?

## అక్రమ ధనార్జన ధ్యేయంగా మట్టి తవ్వకాలు

## అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు





**సత్తుపల్లి, నవంబర్ 8: మహా:** సత్తుపల్లి మండలం పాత కొమ్మేపల్లి నుండి చౌడవరం వెళ్ళే దారిలో గల ఓ రైతు పొలం నుంచి అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ లక్షల రూపాయల విలువైన మట్టిని రవాణా చేస్తుంది ఈ మాఫియా. ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తుంది మాఫియా. ప్రజల అవసరాల మేరకు వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర డబ్బులు దండుకుంటుంది మట్టి మాఫియా. రైతులకు ఒక్కో ట్రిప్పుకు రూ.200 నుంచి రూ.400 వరకు చెల్లించి.. సామాన్యుల నుంచి రూ.3 వేల నుంచి , రూ.5వేల వరకు వారి డిమాండ్ ను బట్టి వసూలు చేస్తుంది . ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది నెలలుగా మట్టి అక్రమ తవ్వకాలు సత్తుపల్లి మండలంలో జోరుగా జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు గుస,గుసలు వినిపిస్తున్నాయి. మట్టి అక్రమ తవ్వకాల పై పత్రికల్లో కథనాలు వెలువడుతున్నా ఏ స్థాయిలోనూ పట్టించుకునే వారు కరువయ్యారని, దీంతో ఈ మాఫియా మమల్నెవడూ ఆపేది అంటూ కాలరెగరేస్తున్నట్లు తెలుస్తుంది. మట్టి అక్రమ రవాణా చేసే కొన్ని టిప్పర్ల కు సరైన డాక్యుమెంట్లు లేకుండా రోడ్లపై రయ్,రయ్ మంటూ దూసుకుపోతుండటంతో పాదాచారులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు వేయాలనే అత్యుత్సాహంతో అనుభవం లేని డ్రైవర్లు అత్యంత వేగంగా టిప్పర్లను నడుపుతుండటంతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తమవుతుంది. మట్టి రవాణా చేసే టిప్పర్లకు సరైన డాక్యుమెంట్స్ కూడా లేవనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ నంబర్, వాహనం నడిపే డ్రైవర్ కి లైసెన్స్ లాంటి పత్రాలు కూడా లేకపోవడంతో ప్రమాద సమయంలో భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పట్టణంలోని పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, రవాణా కార్యాలయం మీదుగా టిప్పర్లు దర్జాగా తిరుగుతున్నా పట్టించుకునే వారు లేరు. రవాణాశాఖాధికారి సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న టిప్పర్లు, యజమానులపై కేసులు నమోదు చేయక పోవటంపై అనుమానంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొత్తంగా ఇటు అధికారులు, అటు రాజకీయ నాయకుల అండదండల నేపథ్యంలో అక్రమ మట్టి వ్యాపారం భారీ స్థాయిలో కొనసాగుతోందిని ఆరోపణలు లేకపోలేదు. తహశీల్దార్ ను అక్రమ మట్టి రవాణా విషయంపై వివరణ కోరగా మట్టి రవాణాకు మేం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని. సొంత భూమిలో నుంచి మట్టిని తీయడానికి కూడా పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందని. అనుమతులు లేకుండా అక్రమ వ్యాపారం చేస్తున్న వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విషయాన్ని మైనింగ్ , పోలీస్, రవాణా శాఖాధికారులకు తెలుపుతామన్నారు.

## భారత గడ్డపై సిపిఐ పార్టీకి వందేళ్లు



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండల సిపిఐ కార్యవర్గ సమావేశం కె సతీష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటుంది. సిపిఐ శత వసంత ఉత్సవాలు పార్టీ అవర్భించిన కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26న ప్రారంభమై దేశ వ్యాపిత్త%శీ%గా ఉత్సవాలు ఉతసహపూరితంగా జరుగుతున్నాయి. బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నీషేదం విధించారు. అయినప్పటికీ కార్మిక. విద్యార్థి. యువజన. రైతు. మహిళా తదితర ప్రజాసంఘాలను నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కొరకు. కార్మికులు. కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి రాజులేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు. ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణతో ఎన్నెన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మండలంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు అన్ని ప్రజా సంఘాల బాధ్యులు సహకరించాలని రామ్ చందర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఐతా శ్రీరాములు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు ఎజ్జు భాస్కర్. దేగల రమేష్. ఇస్లావత్ రవీందర్. తేజావత్ మధు. సతీష్ గుగులోత్ సోనీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం లోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అమరవీరుల సంస్మరణ సభ



**కారేపల్లి, మహా:** సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి మండలం పోలంపల్లి, చిన్నమడెంపల్లి గ్రామాల్లో అమర వీరుల సంస్మరణ సభలు నిర్వహించారు. ఈ సభలలో మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు గుగులోత్ తేజానాయక్ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి పోరాటంలో వీర మరణం పొందిన అమరులకు మరణం లేదని, విప్లవ ఉద్యమం లో వారు జీవించి ఉంటారన్నారు. అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారన్నారు. పాలక ప్రభుత్వాలు ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయని విమర్శించారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు రావుల నాగేశ్వరావు, తాటి పాపారావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు పుల్లకాని సత్తిరెడ్డి. టీయుసీఐ కారేపల్లి. కామేపల్లి మండల కార్యదర్శి ధరావత్ సక్రుపాల్గొన్నారు.

## కారేపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుక



కారేపల్లి, మహా : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. సినిమా హాల్ సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ను కేసీఆర్ నిరంకుశ పాలన నుండి ప్రజాపాలన తీసుకవచ్చిన రేవంత్‌రెడ్డి ప్రజారంజక పాలనతో దూసుకవెళ్తున్నాడన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొలగాని శ్రీనివాస్, సురేందర్‌మనియార్, ఎండీ.యాకూబ్ అలీ, మజీద్‌పాషా, మాజీ సర్పంచ్‌లు గుగులోత్ పద్మామంగ్యా, కుర్సం సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుగులోత్ హర్షనాయక్, గుగులోత్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి శిక్షణకు 11 మంది ఎంపిక



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో శనివారం ఒరియెంటేషన్ ఎంపిక పరీక్ష నిర్వహించారు. డ్రాయింగ్ టెస్ట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా మూడు నెలల రెసిడెన్షియల్ మల్టీపర్పస్ అసిస్టెంట్%-%ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్‌స్టాలేషన్ కోర్సుకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ మాట్లాడుతూ యువత ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నైపుణ్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాజమండ్రిలో సోమవారం ప్రారంభమయ్యే ఈ శిక్షణ కోసం మొత్తం 11 మంది అభ్యర్థులు ఎంపికైనట్లుగా పేర్కొన్నారు. శిక్షణ పొందనున్న వారికి కల్పించే సదుపాయాలు ప్రతి అభ్యర్థికి రూ.5,000 రిజిస్ట్రేషన్ ఫీజు ను జిల్లా యంత్రాంగం భరిస్తుందన్నారు. వసతి భోజనం పూర్తిగా ఉచితంగా కల్పించబడుతుందని చెప్పారు. శిక్షణ పూర్తయ్యిన తర్వాత రూ.15,000 నెల వేతనంతో 6 నెలల అప్రెంటిస్‌షిప్ అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య ఏపీఎం, సైదేశ్, ఈడియం, దిలీప్, నందు, ర్యాంపు కోఆర్డినేటర్స్, జేఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దమ్మపేట, మహా :** మండలం లోని మొద్దులగూడెం గ్రామంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వానికి రెండు కళ్ళు అని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలపరచాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మొద్దులగూడెం, నాయుడుపేట, తాడి సుబ్బన్న గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుకి మోక్షం ఎప్పుడు..?

**మణుగూరు, మహా :** రైతుల బాధలు తీరేది ఎన్నడు..? అంటూ కూనవరం పంచాయతీ పరిధిలోని రైతులు తరపున మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రశ్నించారు. మణుగూరు మండలంలోని కూనవరం పంచాయతీ పరిధిలో శనివారం అయినా పర్యటించారు. ఈ సందర్భంగా 2023 సంవత్సరంలో స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుమారు రూ.1.80 కోట్లు వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని, నిర్మాణం పనులు అధికార కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఆ రోడ్డు పనులు ప్రారంభం మొదలవకపోవడం ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో దారులు బురదమయంగా మారిపోవడంతో పంట దిగుబడులను తరలించడం కూడా కష్టంగా మారిందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ఈ సమస్యను స్థానిక రైతులు పలుమార్లు ప్రస్తుత ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో తిరిగి తనను సంప్రదించారన్నారు. రైతుల విన్నపం మేరకు తాను స్వయంగా కూనవరం ప్రాంతాన్ని సందర్శించి, రోడ్డు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించానని పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని రైతులకు ఈ సందర్భంగా రేగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సంతలో సౌకర్యాలు ఎక్కడ?





- నేలపైనే దుకాణాలు
- చుట్టూ అపరిశుభ్రం
- దుర్వాసన సతమతం
- ఆదాయం ఫుల్ కానరాని వసతులు
- మందుబాబులకు అడ్డాగా సంత ప్రదేశం
- కరువైన పర్యవేక్షణ అంతా అస్తవ్యస్తం

**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కి ఆదాయ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ సంత ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు పలువురు వ్యాపారస్తుల నుండి వినిపిస్తోంది. సింగరేణి ప్రధాన కార్యాలయం పక్కనే ప్రతి ఆదివారం సంత నిర్వహణ కొనసాగుతుంది. అయితే సంతలో సౌకర్యాలు లేక వ్యాపారులు, రైతులు, ప్రజలు నానా ఇబ్బందులకు గురవు తున్నారు. ప్రతి వారానికి ఒకసారి జరిగే ఈ సంతలో లక్షల రూపాయల వ్యాపారం జరుగుతూ ఉంటుంది. అలాగే పురపాలక సంఘానికి ఈ సంత ద్వారా ప్రతి ఏటా అధిక ఆదాయం వస్తున్నప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు ప్రజల నుంచి బహిరంగంగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని పలు మండలాల నుంచి గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు సంతకు వచ్చి వారికి కావాల్సిన వస్తువులను కొనుక్కొని వెళ్తుంటారు. అయితే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు మున్సిపల్ అధికారులు కల్పించడం లేదని పలువురు వాపోతున్నారు. వేసవికాలంలో ఎండకు ఎండి వర్షాకాలంలో వానకు తడిసి వ్యాపారాలు కొనసాగిస్తున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక మొత్తంలో ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ తమకు కనీస స్థాయిలో కూడా సౌకర్యాలు కల్పించడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. ప్రతిఏటా మున్సిపాలిటీ పన్నులు పెంచుకుంటూ ఆర్థికంగా ఆదాయాన్ని సమకూర్చుకుంటుందని, వ్యాపారులకు, సంతకు వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అటు ప్రభుత్వం ఇటు అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా నిద్రమత్తు విడనాడాలని పలువురు కోరుతున్నారు. సంతకు వచ్చే ప్రజలు, మూగజీవాలు ఎండ, వాన వంటి ప్రకృతి వైపరీత్యాలకు బలి కావాల్సిందేనని తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. సంతలో షెడ్లు, ఫ్లోరింగ్ తదితర సదుపాయాలను కల్పించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ వాటి పరిష్కారానికి నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పలువురు వాపోతున్నారు. కనీసం తాగేందుకు మంచినీరు లేక పలు వురు ఇక్కట్ల పాలవుతున్నారు. సంతలో కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన బోరు ఉపయోగంగా ఉంది. నేలపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో వర్షాకాలంలో సరుకులు తడిచి ఇబ్బందుల పాలవుతుంటామని పలువురు వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. సంతకు వచ్చే రైతులు, ప్రజలు కూడా వర్షంలో తడవకుండా చెట్ల కిందకు పరిగెట్టాల్సిందేనని పలువురు చెబుతుండడం విశేషం. పాలకులు, అధికారులకు ఆదాయమే కావాలని, ప్రజల సమస్యలు వారికి పట్టవని పలువురు వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు సంతపై దృష్టి పెట్టి కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

### ఇష్టారాజ్యంగా వసూళ్లు...?

ప్రతి ఆదివారం జరిగే సంతలో వ్యాపారస్తుల నుండి నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. దుకాణానికి ఇంత వసూలు చేయాలని టెండర్ కాపీలో ధర ఉంటే అదనంగా రుసుమును తీసుకుంటున్నారని కొందరు వ్యాపారస్తులు బహిరంగంగా ఆరోపిస్తున్న పరిస్థితి నెలకొంది. సంతలో రేట్ల పట్టిక ఏర్పాటు చేస్తే వ్యాపారస్తులకు అవగాహన ఏర్పడి ఏ వ్యాపారానికి ఎంత ఇవ్వాలనే దానిపై స్పష్టంగా తెలుస్తుందని పలువురు సూచిస్తున్నారు. తక్షణం మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి సంత ప్రాంతంలో సంతలో వ్యాపారం చేసుకునేందుకు వారి నుండి వసూలు చేసే ధరల వివరాల పట్టికను బహిరంగంగా ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన హర్ష వీణ



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం బద్దు తండా ఏకలవ్య మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న నారా పోగు హర్ష వీణ విద్యార్థిని విజువల్ ఆర్ట్స్ విభాగంలో నేషనల్ కు సెలెక్ట్ అయింది మండలానికి చెందిన పాత తలకలపూడి గ్రామానికి చెందిన హర్ష వీణ 2022 సంవత్సరంలో ఏకలవ్య మోడల్ స్కూల్ ఆరో తరగతి పరీక్ష రాసి సీటు సంబంధించిన చిన్నప్పుడు నుంచి బొమ్మలు తయారుచేయడం ఆసక్తి చూపిన అక్టోబర్ 16 17 18 తేదీలలో నిజామాబాద్ జిల్లా గాంధారిలో ఏకలవ్య మోడల్ స్కూల్ లో పాటిస్పేట్ చేసి స్టేట్ సైతం స్థానం సాధించి స్కూల్ కి గురువులకి తల్లిదండ్రులకి గర్వకారణంగా నిలిచింది నవంబర్ 8న జరిగినటువంటి పోటీలలో నేషనల్ కు సెలెక్ట్ అయి ప్రథమ స్థానంలో నిలిచింది వారికి పలువురు అభినందనలు తెలిపారు

## అమర వీరులకు జోహార్లు అర్పించిన సిపిఐ ఎంఎల మాస్ లైన్ నాయకులు



**జూలూరుపాడు, మహా:** భారత విప్లవ ఉద్యమంలో పశువులు బాసిన అమరవీరులకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ నాయకులు విప్లవ జోహార్లు అర్పించారు. మండల పరిధి గుండ్లరేవు గ్రామంలో మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం అమరవీరుల వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు మలకం వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకుడు బానోతు ధర్మ మాట్లాడుతూ భారత దేశంలో అసమానతలు, దోపిడి, పీడన లేని రాజ్యం కోసం అనేకమంది విప్లవకారులు వారి ప్రాణాలను తృణప్రాయం అర్పించారని గుర్తు చేశారు. అణగారిన పేదలను సమీకరించి వారికి భూమిని పంచిన చరిత్ర భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. అనేక మంది వీరులు సమాజ మార్పు కోసం, సమ సమాజం రావాలని భారత దేశంలో సోషలిస్టు వ్యవస్థ రావాలని జరిగిన పోరాటాలలో తమ కుటుంబాలను వదిలి వ్యవస్థ మార్పు కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని, అప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, పార్టీ నాయకులు నరసింహరావు, ధనవంతరావు, బానోతు వీరు, మలకం వెంకటేశ్వర్లు, స్వామి, సతీష్, తెల్లం కృష్ణయ్య, పాపారావు, ముక్తి జగదీష్, గుగులోతు బాలు, బాలకోటి వెంకటేష్, అప్పారావు, భద్రయ్య, సురేష్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన అయ్యప్ప స్వాములు

**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన జర్పుల వినోద్ సోనియా గాంధీ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను శనివారం పోలంపల్లి గ్రామానికి చెందిన గురు స్వాములు మంగీలాల్, రవీందర్, సర్వన్,కిషన్, లక్ష్మణ్ స్వాములు రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. వినోద్ స్వామి అయ్యప్ప స్వాములకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ. నిరుపేద కుటుంబాలకు బాసటగా ఉండేందుకు ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలి అన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా రాష్ట్రస్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు ప్రారంభం

- కబడ్డీ పోటీల ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం, కలెక్టర్ జితేష్
- ప్రారంభోత్సవానికి హాజరైన జిల్లా ఎస్పీ, డీఈఓ











**పినపాక ,మహా:** రాష్ట్రస్థాయి 69వ బాల బాలికల కబడ్డీ పోటీలు పినపాక మండలం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఇఓ నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పది జిల్లాల క్రీడాకారుల చేత గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం ఏర్పాటుచేసిన సమా వేశం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి క్రీడలు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, క్రీడా మంత్రులకు, జిల్లా కలెక్టర్ కు జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో సామర్థ్యాలను మెరుగుపర చుకుంటూ విజయ బావుటాను ఎగురవేయాలని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని నడిపించ డానికి శారీరక కార్యకలాపాల్లో విస్తృతంగా పాల్గొనాలని సూచించారు.అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడంలో క్రీడా అధికారుల కృషిని ఆయన ప్రశంసించారు. అథ్లెట్ల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను కొనియాడారు. విద్యార్థులు క్రీడలలో విజయ బహుట ఎగరవేసి పాల్గొనేలా ప్రోత్సహించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామం ఈ బయ్యారంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల వేదిక కావడం గర్వంగా ఉందన్నారు. క్రీడాకారులను అభినందించారు. అనంతరం కంది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంది సుబ్బారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యం లో క్రీడాకారులతో వసతితో పాటు భోజన సౌకర్యం సైతం కల్పించినట్లు వివరిం చారు. క్రీడాకారులకు దుస్తులు సైతం అందించినట్లు తెలిపారు. విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులకు క్రీడలు సైతం అవసరం అన్నారు. అనంతరం డిఇఓ నాగలక్ష్మి మాట్లాడుతూ క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యాశాఖ పరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాత్రిపూట సైతం పాఠశాలల్లో వసతి ఏర్పాటు చేయడమే కాక నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఏజెన్సీ ప్రాంతంలో జరగటం రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ గేమ్స్ నిర్వహిస్తున్న కారణంగా వారిని అభినందించారు. అనంతరం ఎంఈఓ నాగయ్య, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సానిటేషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూస్తున్నామని, క్రీడాకారుల కోసం బయో టాయిలెట్లు సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఐ వెంకటేశ్వరరావు నేతృత్వంలో పోలీస్ బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా వీక్షకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అనంతరం ఏ జి హెచ్ ఐలాపురం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జిల్లా కలెక్టర్ టాస్ వేసి కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హొరా హొరిగా నాలుగు మ్యాచులు నిర్వహించినట్లుగా క్రీడల కార్యదర్శి నరేష్, పిడి వీరన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎస్ఐ సురేష్, స్థానిక గ్రామ పెద్దలు కంది సుబ్బారెడ్డి, గ్రామస్తులు, మండలం నుండి మంది యువత పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ప్రధాన రహదారికి మోక్షం



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు-ఎటునాగారం ప్రధాన రహదారి చివరికి మరమ్మతుల దిశగా కదిలిం ది. గత కొన్ని నెలలుగా ఈ రహదారి ఆద్యంతం పెద్దపెద్ద గోతులు, గుంతలతో ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తూ ఉంది. వర్షాకాలం ముగిసినా కూడా అధికా రులు స్పందించకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది. అయితే పినపాక మండలంలో శనివారం ప్రారంభమైన రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ పోటీల కారణంగా చివరికి యంత్రాంగం మేల్కొంది. జిల్లాస్థాయి అధికారులు, క్రీడా నిర్వాహకులు, రాష్ట్ర నలుమూలల నుంచి ప్రముఖులు, క్రీడాకారులు రానుండటంతో ప్రధాన రహదారి పరిస్థితిపై సోషల్ మీడియాలో, స్థానిక వార్తా పత్రికల్లో విస్తృతంగా వార్తలు వెలువడిన నేపథ్యంలో వెంటనే మరమ్మతు పనులు మొదలయ్యాయి. క్రీడలు ప్రారంభమయ్యే రోజునే మరమ్మతులకు పూనుకోవడం ప్రజల్లో విమర్శలకు, చర్చలకు దారితీసింది. అయితే ఎట్టకేలకు క్రీడల పుణ్యమా.. అంటూ పనులు ప్రారంభ మైనందుకు వాహనదారులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జాడ లేని మిషన్ భగీరథ నీళ్లు


**మహా దిన పత్రిక వార్తకు స్పందించిన గ్రామ కార్యదర్శి హారిక**

**గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా**





**జూలూరుపాడు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని పడమట నర్సాపురంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల జాడ కనిపించడం లేదంటూ మహా దినపత్రిక లో ప్రచురించిన వార్తకు గ్రామ కార్యదర్శి హారిక స్పందించి తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఎలాంటి నీటి ప్రత్యన్మయం లేని దేష్య తండాకు గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. అదే విధంగా తండాలోని వీధిలైట్ల సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి హారిక మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్ల పైపులైన్ల సమస్య వలన నాలుగు రోజులుగా మన మండలం మొత్తానికి ఆగిపోయాయని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో అన్ని వీధిలైట్లను ఏర్పాటు చేసామన్నారు. కానీ దేష్య తండాలో చిన్న సమస్య వలన, వీధిలైట్లు ఎరగలేదని, ఆ సమస్యను జేఎల్ఎం రజనీ కాంత్ నిశితంగా పరిశీలించి పరిష్కరించారని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే ముందుగా ఆ సమస్యను నా దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వార్త కథనాల ద్వారా వెలికి తీసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహా దిన పత్రిక కు వార్తా కథనానికి వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించిన గ్రామ కార్యదర్శి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


మహా
జాడ లేని మిషన్ భగీరథ నీళ్లు
ఇబ్బంది పడుతున్న ప్రజలు.. పట్టించుకోని అధికారులు

మహా ఎఫెక్ట్



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక కేకును పార్టీ శ్రేణులతో కలిసి కట్ చేశారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు కేకు, మిఠాయిలను తినిపించారు. సీఎం రేవంత్ రెడ్డి కి పినపాక నియోజకవర్గం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పి నవీన్, శివ సైదులు, కూచిపూడి బాబు, వెంకన్న, రహీం పాష, సౌజన్య, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. మణుగూరు మండలంలోని 14 టైర్ టిప్పర్ లారీ యూనియన్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా శక్తివంతంగా పాలనను అందిస్తున్నారన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అసంఘటిత కార్మిక సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి వివరించారు. కార్మిక సంఘాలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా తాను వ్యక్తిగతంగా ముందుకు వచ్చి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, ఐఎన్టియుసి మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, బొగ్గు ముఠా యూనియన్ అధ్యక్షులు రాంబాబు, అలాగే అనుబంధ సంఘాల నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో చెట్లకు రంపపు కోతలు!

- నీడనిచ్చే చెట్లను నరకడం ఏమిటని ప్రశ్న
- ఎవరి లాభం కోసం చెట్లను నరుకుతున్నారు..?
- నరికిన చెట్లకు జరిమానా విధించాలి
- పర్యావరణ పరిరక్షణ ప్రియుల డిమాండ్







**భద్రాద్రి బ్యూరో, మహా:** విస్తృతంగా చెట్లను నాటాలి.. వాటిని సంరక్షించాలంటూ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో.. కొన్నిచోట్ల పెరిగిన చెట్లను దారుణంగా నరికేస్తున్న పరిస్థితి నెలకొంది.. ఒక చెట్టును నాటినప్పుడు దానికి నీరు పోసి కొన్ని రోజులపాటు ఎదిగే విధంగా సంరక్షించుకుంటూ ముందుకు పోతుంటే కొందరు వ్యాపార లాభం కోసం అడ్డుగా ఉన్నాయనే నెపంతో పచ్చని చెట్లకు రంపపు మిషన్లు అమర్చి నేల కూల్చడం ఎంతవరకు సమంజసమని పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పెరిగిన చెట్లను దారుణంగా నరికి వేశారు. ఒక వ్యాపారి టెండర్ లలో దక్కించుకున్న ఆర్టీసీ దుకాణలకు వెనుక భాగంలో చెట్లు అడ్డుగా ఉన్నాయని సాకుతో యజమాని కూలీలను కురుమాయించి ఆక్సిజన్ ప్రజలకు నీడనిచ్చే పచ్చని చెట్లు నరికివేతకు శ్రీకారం చుట్టడంపై కొందరు పర్యావరణ పరిరక్షణ ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్లను నరికివేతపై కొందరు ప్రశ్నిస్తే ఆర్టీసీ వారు అనుమతులు ఇచ్చారని అందుకే బహిరంగంగా నరికి వేస్తున్నామని చెప్పడం గమనార్హం. దుకాణాల వెనక చెట్లు ఉంటే అవి దేనికి అడ్డుగా వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీ దుకాణాల కాంప్లెక్స్ వెనక భాగంలో గత కొన్ని సంవత్సరాలుగా పచ్చని చెట్లు ఏపుగా పెరిగి ఉంటే వాటిని ఒక వ్యాపారుడి కోసం చెట్లను నరికి వేస్తుంటే ఆర్టీసీ యాజమాన్యం బొమ్మ లెక్క చూస్తున్నట్లు ఉండడం అత్యంత విచారకరమని పర్యావరణ పరిరక్షణ ప్రియులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు నరికిన చెట్లకు జరిమానా విధించడంతోపాటు అదే స్థానంలో తిరిగి కొత్త మొక్కలను నాటించి వాటిని పూర్తిస్థాయిలో సంరక్షించే విధంగా యజమానిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పోరాటం తప్పదని పర్యావరణ పరిరక్షణ ప్రియులు హెచ్చరిస్తున్నారు. ఆర్టీసీ ఆవరణలో చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ డిమాండ్ చేశారు. ఒక చెట్టును పెంచాలంటే సంవత్సరాలు పడుతుందని అలాంటి చెట్టును నరకడం అంటే పర్యావరణ పరిరక్షణకు తూట్లు పొడవడమేనని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒక దిక్కు ప్రభుత్వం ప్రతి ఒక్కరు చెట్టును నాటి ఆ చెట్టును ఎదిగే వరకు సంరక్షించాలని సూచిస్తుంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఎదిగిన చెట్లను దారుణంగా మిషనరీతో నరికి వేయించడం బాధాకరంగా ఉందన్నారు. ఒక వ్యాపారి స్వలాభం కోసం చెట్లను నరికి వేయడానికి ఆర్టీసీ యాజమాన్యం సహకరిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ యాజమాన్యం చెట్లను సంరక్షించాల్సింది పోయి నరికివేతకు అనుమతులు ఇస్తారా..? అంటూ ప్రశ్నించారు. ఒక చెట్టు పక్షులకు జంతువులకు ప్రజలకు నీడనిస్తుందని ఆ చెట్టును రంపపు మిషన్తో కోయించడం దారుణం అన్నారు. నరికిన చెట్టు స్థానంలో కొత్త చెట్టును నాటించాలని జరిమానా సైతం విధించాలని కోట శివశంకర్ డిమాండ్ చేశారు.

## జీఎం ఆఫీసు వద్ద ఏఐటీయూసీ ధర్నా

**మణుగూరు, మహా:** సింగరేణి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మణుగూరు జీఎం ఆఫీసు ముందు సింగరేణి కాలరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఏఎస్ఓ వెంకటరామారావుకు కార్మికుల తరఫున మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ.. యాజమాన్యం నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి పాత విధానంలోనే



ఇన్వాలిడేషన్ నిర్వహించాలని, వైద్య పరీక్షలో ఫిట్‌గా తేలిన ఆధారితులకు తక్షణమే నియామక పత్రాలు ఇవ్వాలని కోరారు. సింగరేణి ఉద్యోగుల స్వగృహ పథకం (ఓన్ యూర్ ఓన్ హౌస్ స్కీమ్)ను అమలు చేయాలని, భత్యాలపై విధించే ఆదాయపన్నును కోల్ ఇండియా మాదిరిగానే యాజమాన్యమే భరించాలన్నారు. మారుపేర్లతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించి విజిలెన్స్ విభాగం ద్వారా విచారణ జరిపి పెండింగ్‌లో ఉన్నవారికి ఉద్యోగావకాశం కల్పించాలని సూచించారు. ఉద్యోగం కోల్పోయిన కార్మికులకు మరోసారి అవకాశం ఇవ్వాలని, క్రమశిక్షణ చర్యల నిమిత్తం 150 మస్టర్లు చేయాలన్న సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## అయ్యప్పకు అభిషేకం



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం రామాలయం అయ్యప్ప స్వామి పీఠం జయంత్ గురు స్వామి ఆధ్వర్యంలో కన్నె స్వామి పుల్ సింగ్ స్వామి దంపతులు అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేక పూజ నిర్వహించారు అయ్యప్ప దీక్ష కఠోర నియమాల మధ్య 41 రోజులు పూజలు చేసి అయ్యప్ప సన్నిధికి ఇరుముడి కట్టుకొని బయలుదేరుతారు నియమాల మధ్య మూడు పూటలు స్వామికి పాటిస్తూ దేహశుద్ధి చేసుకుంటూ పూజలు చేస్తూ అభిషేక ప్రియుడికి తెలిసి తెలియక తాము చేసిన సకల పాపాలను క్షమించు స్వామి అంటూ అయ్యప్పలు కఠోర దీక్ష చేస్తున్నారు

# దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్లు

**దమ్మపేట, మహా:** దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి శనివారం ముమ్మరంగా నామినేషన్లు దాఖలయ్యాయి. సంఘానికి చెందిన సభ్యులు మండవల్లి సురేష్, చిన్ని ప్రసాద్, బొచ్చు రవిచంద్ర, కొలిశెట్టి ప్రదీప్ లు తమ నామినేషన్ పత్రాలను ఎలక్షన్ ఆఫీసర్ దారా మల్లికార్జునరావు కు అందజేశారు. ఈ ఎలక్షన్ లలో ఆర్యవైశ్య ప్రతి ఇంటికి ఒక ఓటు ఉంటుందని ,దాని ద్వారా మెజార్టీ లభించిన వ్యక్తి ని పట్టణ అద్యక్షులు గా నియమించుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విదంగా మండల కమిటీ లు కూడా త్వరలో ఎన్నకోబడతాయని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు కొందరు మాట్లాడుతూ తమకు సంఘ సభ్యుల ఆశీర్వాదం ఓటు ద్వారా లభిస్తే సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. దీంతో పట్టణ ఆర్యవైశ్య సంఘంలో ఎన్నికల వేడి మొదలైందని, సభ్యులలో ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల లో డబ్బు పంపిణీ వంటి ఓటు కొనుగోలు



కార్యక్రమాలకు తావివ్వకుండా తమ ఓటు హక్కు ను నిర్భయంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు ఏదేని కారణాల వలన పోటీలో నుండి వైదొలగి పోవాలనుకున్నప్పుడు తమ నామినేషన్లు విత్ డ్రా చేసుకోవడానికి ఆదివారం వరకు సమయం ఇచ్చారు. ఆదివారం జరిగే ఆర్యవైశ్య వన సంతర్పణ లో కూడా విత్ డ్రాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు ఎన్నికల అధికారి దారా మల్లిఖార్జున రావు పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా ,ఆరోగ్యకరమైన పోటీలో మాత్రమే నిర్వహించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దారా ప్రసాద్, నారా వెంకటేశ్వరరావు, సాయిరాం, ప్రదీప్, మాడ లక్ష్మి నారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి... అండగా ఉంటాం

- యంగ్ ఇండియా స్కూల్ భూ బాధితులకు భరోసా కల్పించిన మండల అధికారులు....
- తహసిల్దార్ జి గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ సంకీర్త్
- గోపాల్రావుపేటలో (క్రికెట్ గ్రౌండ్) క్రీడా ప్రాంగణాన్ని శాశ్వతంగా ఉండేటట్లు కలెక్టర్‌తో మాట్లాడుతాం
- ఎంపీ ఓ వెంకటేశ్వరరావు హామి.. విజయవంతమైన గ్రామసభ



**పినపాక, మహా:** అధైర్య పడకండి... అండగా ఉంటాం అని యంగ్ ఇండియా స్కూల్ భూ బాధితులకు మండల అధికారులు భరోసా కల్పించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకు తోగూడం పంచాయతీ గోపాలరావుపేట గ్రామంలో సర్వే నెంబర్ 128 ....25 ఎకరాలు సర్వే నెంబర్ 512/1 ఐదు ఎకరాలు మొత్తం 30 ఎకరాల భూమిని సేకరించినట్లు తోగ్గూడెం లో ఏర్పాటుచేసిన గ్రామసభలో శనివారం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండల అధికారులు భూ బాధితులతో మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి తలమానికంగా నిలవనున్న యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి సంబంధించి మొత్తం 30 మంది రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని కోల్పోతున్నారని...వారు ఎవరు కూడా అధైర్య పడద్దని తాసిల్దార్ గొంది గోపాలకృష్ణ అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో అర్హతను బట్టి బాధితులకు అవకాశం కల్పిస్తామని ,అలాగే ప్రభుత్వ స్కీములు కావాలనుకునే వారికి గొర్రెల పెంపకం ,కౌజు పిట్టల పెంపకం, మేకలు గేదలు కోళ్ల పెంపకం వంటి ప్రభుత్వ స్కీములకు అవకాశం కల్పిస్తామని అన్నారు. అలాగే పినపాకలో ఉన్నటువంటి ఏకైక క్రీడా ప్రాంగణం గోపాలరావుపేట క్రికెట్ గ్రౌండ్ ని ఆట స్థలంగానే కాక నాలుగు గ్రామాల రైతులకు దాన్యం కొనుగోలు కేంద్రంగా ఉపయోగపడుతున్నందువలన గ్రౌండ్ ను శాశ్వతంగా ఉండేటట్లు కలెక్టర్ కి ప్రతిపాదన పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోగ్గుడెం సెక్రెటరీ సంధ్యారాణి, భూ నిర్వాసితులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# అక్రమ సంబంధం ప్రాణం తీసింది..!

**ఖమ్మం రూరల్, మహా:** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామం మరోసారి హత్య సంఘటనతో కుదేలైంది. వారం క్రితం నాగమణి అనే మహిళను సొంత తమ్ముడు హత్య చేసిన ఘటన మరువకముందే, అదే గ్రామానికి చెందిన బుర శ్రీనివాసరావు అనే వ్యక్తి దారుణంగా హతమార్చబడ్డాడు. గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ రెండు హత్యల వెనుక సామాజిక అనుబంధాలు, కుటుంబ అనుమానాలు, అక్రమ సంబంధాల దారుణ వాస్తవాలు మళ్లీ ఒకసారి వెలుగులోకి వచ్చాయి. ముత్తగూడెం గ్రామానికి చెందిన బుర శ్రీనివాసరావు (45) ఖమ్మం నగరంలోని ఒక ప్రసిద్ధ స్వీట్ షాపులో 15 సంవత్సరాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. క్రమశిక్షణ గల ఉద్యోగిగా, నిష్కల్మషమైన మనస్కుడిగా పేరు తెచ్చుకున్న ఈ వ్యక్తి, నవంబర్ 6వ తేదీ సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. అయితే, అతను ఇంటికి చేరలేదు. ఇదే రాత్రి కుటుంబంలో ఆందోళన మొదలైంది. గామస్తుల వాంగ్మూలాల ప్రకారం, అదే గ్రామానికి చెందిన తన వరుస సోదరుడు మరియు మరో వ్యక్తి బైపాస్ రోడ్ వద్ద శ్రీనివాసరావును అడ్డగించి, తమ కారులో తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు. "ఏదో తగాదా జరిగింది.. తర్వాత కనిపించలేదు" అంటూ గ్రామస్థుల ఊహాగానాలు ఊపందుకున్నాయి. రాత్రి దాటినా ఇంటికి రాకపోవడంతో భార్య ఖమ్మం రూరల్ పోలీసులను ఆశ్రయించింది. రూరల్ పోలీసులు శుక్రవారం నుంచే కేసు దర్యాప్తు ప్రారంభించారు. మొబైల్ ట్రాకింగ్ ఆధారంగా, సీసీటీవీ ఫుటేజ్ సహాయంతో గాలింపు కొనసాగించారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మం నగర శివారులోని సాగర్ కాల్వలో తేలిన మృతదేహం ఆరా తీయగా, అది శ్రీనివాసరావుదేనని తేలింది. ఈ దృశ్యం చూసిన స్థానికులు షాక్‌కు గురయ్యారు. కాల్వ ఒడ్డున నిల్చున్న గ్రామస్తుల కళ్లల్లో కన్నీరు, హృదయాల్లో ఆవేదన మాత్రమే కనిపించాయి. హత్య వెనుక కారణాలపై గ్రామంలో వివిధ వాదనలు వినిపిస్తున్నాయి. మృతుడు శ్రీనివాసరావు భార్యతో ఓ వ్యక్తికి ఉన్న అనైతిక సంబంధం ఈ హత్యకు దారితీసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. "ఇలాంటి విషయాలు ముత్తగూడెంలో జరుగుతాయని ఊహించలేము" అని ఒక వృద్ధుడు కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ అనుమానాస్పద సంబంధం పై పెరుగుతున్న వాగ్వివాదాలు చివరికి రక్తపాతం దాకా దారితీసినట్లు తెలుస్తోంది. ఖమ్మం రూరల్ పోలీసులు కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని విచారణ ప్రారంభించారు. ఇప్పటికే ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. "ప్రేమ, అనుమానం, ప్రతీకారం ..ఇవన్నీ కలగలసిన కేసు ఇది" అని ఒక అధికారి వ్యాఖ్యానించారు. హత్య వెనుక ఉన్న పూర్తి నేపథ్యాన్ని పోలీసులు అన్వేషిస్తున్నారు.

## వారం రోజుల్లో రెండు హత్యలు..భయాందోళనల్లో గ్రామం

ముత్తగూడెం గ్రామం గత వారం రోజులుగా వరుసగా రెండు హత్యలతో మానసిక వేదనలో ఉంది. నాగమణి హత్య మరువకముందే శ్రీనివాసరావు హత్య జరగడంతో ప్రజల్లో ఆందోళన పెరిగింది. "ఇదేం జరుగుతోంది మన ఊరిలో? ఒక వారం దాటకుండానే రెండు ప్రాణాలు పోయాయి!" అని గ్రామంలోని ఒక మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ భయంతో ఇంటి తలుపులు బిగించుకుంటున్నారు.

## సామాజిక అవగాహనపై ప్రశ్నలు

పోలీసులు కేసును వేగంగా ఛేదించేందుకు ప్రయత్నిస్తున్నారు. మానవ సంబంధాలు, విశ్వాసం, మరియు అవివేకపు అనుబంధాలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "అక్రమ సంబంధం అంటే కేవలం వ్యక్తిగత తప్పు కాదు, అది కుటుంబాల పతనం, సమాజానికి మచ్చ" అని స్థానిక పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సామినేనిహత్య దర్యాప్తులో పోలీసుల వైఫల్యం..



**చింతకాని, మహా:** సిపిఎం సీనియర్ నేత చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావును చంపిన హంతకులను పట్టుకోవడంలో పోలీసులు వైఫల్యం ఉందని సిపిఎం నేతలు ధ్వజమెత్తారు. సామినేని రామారావు సంతాపసభ శనివారం పాతర్లపాడు గ్రామంలో జరిగింది. ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు , సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం , సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ , సిపిఎం ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, తదితరులు కాంగ్రెస్ పార్టీ వారే తమ నేతను హత్య చేశారని ఆరోపణలు చేశారు .రామారావుది రాజకీయ హత్య కాదంటున్న పోలీస్ కమిషనర్ మరి హంతకులు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారూ. ఆయన రాజకీయ నాయకుడి లా మాట్లాడుతున్నాడు , కాంగ్రెస్ అంటే ప్రేమ ఉంటె కాకి చొక్కాలు వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరాలని హితవు పలికారు. చనిపోయిన రామారావు భార్య స్వయంగా పోలీసులకు ఫలానా ,ఫలానా వాళ్ళు తన భర్త హత్యకు కారణమని లిఖితపూర్వకంగా రాసి ఇస్తే వాటి మీద చర్యలు తీసుకోకుండా ఆమెను కుటుంబసభ్యులను వేధిస్తున్నారని ఇదెక్కడి న్యాయం భాదితులకు అండగా ఉండాల్సిన పోలీసులు కాంగ్రెస్ కు వత్తాసు పలకడం ఏమిటని నిలదీశారూౌఅవసరమైతే పోలీసుల తీరుపై ప్రవేటు కంప్లైంట్ వేస్తామని రామారావు కుమారుడు విజయ్ సభ ముఖంగా పోలీసులకు హెచ్చరికలు చేశారు


FOLLOW: @ANNTELUGU
9-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అమ్మ పుట్టిన తేదీ అదృష్ట నంబర్‌గా మారి కుమారుడికి 240 కోట్లు!

## వెంసూరు మండలం భీమవరం పేరు ఇప్పుడు ప్రపంచానికి వినిపిస్తోంది!

## లాటరీ టికెట్ తో జీవితం మారిన గొల్ల అనిల్‌కుమార్ కథ అద్భుతం!

**ఖమ్మం బ్యూరో, మహా:** సామాన్య కుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత విద్య సాధించి, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన ఓ యువకుని జీవితంలో అదృష్టం లాటరీ రూపంలో మెరిసింది. ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన గొల్ల అనిల్‌కుమార్ అనే యువకుడు 240 కోట్ల రూపాయల లాటరీ కొట్టేశాడు. తన తల్లి పుట్టిన తేదీ ఆధారంగా కొనుగోలు చేసిన లాటరీ టికెట్ అతనికి ఈ అపూర్వమైన అదృష్టాన్ని తీసుకొచ్చింది. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాలతో పాటు అబుదాబి వరకూ హాట్‌టాపిక్‌గా మారింది.



### సామాన్య కుటుంబం - గొప్ప కలలు

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన గొల్ల అనిల్‌కుమార్ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటి నుంచీ తెలివైన విద్యార్థి అయిన అనిల్ ప్రభుత్వ పాఠశాలలో చదువు పూర్తి చేసి, పట్టుదలతో ఉన్నత విద్యను సంపాదించాడు. తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలనే సంకల్పంతో సాఫ్ట్‌వేర్ రంగంలో అడుగుపెట్టాడు. రెండు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం అబుదాబికి వెళ్లి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. కష్టపడి కుటుంబాన్ని ఆర్థికంగా స్థిరపరచాలని కలలుగన్నాడు.

### అమ్మ పుట్టిన తేదీ - అదృష్ట సంఖ్య

అబుదాబిలో తన స్నేహితుల సూచన మేరకు లాటరీ టికెట్లు కొనుగోలు చేయడం ప్రారంభించిన అనిల్ ఒక రోజు తన తల్లి భూలక్ష్మి పుట్టినరోజు 11వ తేదీ ఆధారంగా లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. తల్లి పుట్టినరోజు తనకు ఎప్పుడూ శుభప్రదమనే నమ్మకంతో ఆ ‘11’ సంఖ్యను లక్కీ నంబర్‌గా భావించాడు. అదే సంఖ్య అతనికి ప్రపంచం మారిపోయే అదృష్టాన్ని తెచ్చింది.

### అద్భుతం చేసిన అదృష్టం - 240 కోట్ల లాటరీ!

అనిల్ కొనుగోలు చేసిన లాటరీ టికెట్ అబుదాబి ప్రభుత్వ అనుమతితో నిర్వహించిన అంతర్జాతీయ లాటరీలో ఎంపికై, ఏకంగా 240 కోట్ల రూపాయల బహుమతి గెలుచుకుంది. ఈ సమాచారం అధికారికంగా వెలువడిన వెంటనే అనిల్ స్నేహితులు, సహచరులు, అబుదాబి తెలుగు సంఘం సభ్యులు, స్వగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భీమవరం గ్రామం ఒక చిన్న గ్రామం నుంచి ఒక్కసారిగా ప్రపంచ వార్తల్లోకి ఎగబాకింది.

### తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు

అనిల్ తల్లిదండ్రులు భూలక్ష్మి – నరసింహారావు దంపతులు ఈ వార్త విన్న వెంటనే ఆనందభాష్పాలతో మునిగిపోయారు. “మన కుమారుడు అంతటి అదృష్టం పొందాడంటే అది దేవుని ఆశీర్వాదం తప్ప మరేదీ కాదు” అంటూ తల్లి భూలక్ష్మి కన్నీళ్లు ఆపుకోలేకపోయింది. పల్లె వాసులు, బంధువులు, స్నేహితులు వరుసగా ఇంటికి చేరి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

### అబుదాబిలో తెలుగు గర్వం - భీమవరం పేరు ప్రతిధ్వనిస్తుంది

అబుదాబిలో తెలుగు సంఘాలు, సహోద్యోగులు కూడా అనిల్ విజయాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. అక్కడి స్థానిక మీడియా కూడా ఈ వార్తను ప్రముఖంగా ప్రసారం చేస్తోంది. “అబుదాబి నుండి భీమవరం వరకు %–% అదృష్టం చేసిన అద్భుతం” అనే శీర్షికలతో సోషల్ మీడియా అంతా అనిల్ విజయంతో మారుమోగుతోంది.

### “మన ఊరి వాడు ప్రపంచ వార్తల్లో”

భీమవరం గ్రామ ప్రజలు తమ ఊరి వాడి విజయం మీద గర్వంగా ఉన్నారు. “మన ఊరి వాడు 240 కోట్ల లాటరీ కొట్టేశాడు. అదృష్టం అంటే ఇదే!” అంటూ వారంతా చెబుతున్నారు. చిన్నప్పటి నుంచి కష్టపడి ఎదిగిన యువకుడికి దేవుడు చేసిన అనుగ్రహం అని గ్రామ పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు.

### సాధారణ కాగితం కాదు అదృష్టానికి చిహ్నం

సాధారణంగా లాటరీ టికెట్ అంటే చాలామందికి వినోదం లేదా చిన్న ఆశ. కానీ గొల్ల అనిల్‌కుమార్ జీవితంలో అది భవిష్యత్తును మలిచిన మార్గం అయింది. ఒక చిన్న నంబర్‌పై నమ్మకం, తల్లి పుట్టినరోజు పట్ల ప్రేమ - ఈ రెండూ కలిసొచ్చి జీవితం మొత్తం మార్చేశాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్‌గా మారింది. “తల్లి పుట్టినరోజు నంబర్‌తో 240 కోట్లు గెలిచిన యువకుడు” అంటూ పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. భీమవరం గ్రామం పేరు గూగుల్‌లో ట్రెండింగ్ అయ్యింది. అనిల్ ఇంటర్వ్యూ కోసం పలు మీడియా సంస్థలు ఎదురుచూస్తున్నాయి.

### అదృష్టం కూడా కష్టపడిన వారినే కోరుకుంటుంది

గొల్ల అనిల్‌కుమార్ కథ ఒక స్ఫూర్తి. సాధారణ కుటుంబం నుంచి ఎదిగిన ఒక యువకుడు, కృషితో జీవితాన్ని నిర్మించుకుంటూ వచ్చిన ఆ సమయంలో అదృష్టం అతన్ని ఆకాశానికెత్తింది. తల్లిదండ్రుల పట్ల గౌరవం, తల్లిపట్ల ప్రేమ, ఆప్యాయతతో చేసిన ఒక చిన్న ప్రయత్నం 240 కోట్ల రూపాయల రూపంలో తిరిగివచ్చింది. అదృష్టం అంటే ఇదే.. మనసులో మంచితనం ఉంటే దేవుడు ఇచ్చే వరాలు కూడా అద్భుతంగానే ఉంటాయి.